

ప్రజాశక్తి

గురువారం 1 ఆగస్టు 2024

5

శ్రీకాకుళం

డిఇఒగా తిరుమల చైతన్య

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లా విద్యాశాఖాధికారిగా డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు డిఇఒగా పనిచేసిన కె.వెంకటేశ్వరరావు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో తిరుమల చైతన్యకు పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఎసి)ను ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం ఆయన వమరవల్లి డైట్‌లో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఆయన డిఇఒగా పనిచేశారు. అంతకుముందు శ్రీకాకుళం, టెక్కలి డివిజన్లకు డిప్యూటీ డిఇఒగా విధులు నిర్వర్తించారు. సమగ్ర శిక్ష ఎపిసిగానూ పనిచేశారు.

కందిపప్పు లేనట్టే..!

- పంచదారదీ అదే పరిస్థితి
- ఈనెలలో రూరల్‌లో కేవలం బియ్యమే
- అర్బన్‌లో గోధుమపిండి, రాగులు పంపిణీ

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రేషన్‌లో ఏ సరుకు ఏ నెల అందుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రేషన్ కార్డుదారులకు ఏడాదికి పైగా రాయితీ కందిపప్పు పంపిణీ నిలిచిపోయింది. రెండు నెలలుగా పంచదార ఇవ్వడం లేదు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఆగస్టు నుంచి బియ్యం, కందిపప్పు, పంచదార సరుకులను అందించాలని నిర్ణయించినా టెండర్ల ప్రక్రియలో జాప్యం కావడంతో, ఈసారి అన్ని సరుకులూ అందే పరిస్థితి కనిపించడం లేదు. అర్బన్‌లో బియ్యంతో పాటు రాగులు, గోధుమపిండి ఇవ్వనున్నారు. రూరల్ ప్రాంతాల్లో కేవలం బియ్యం మాత్రమే అందించనున్నారు. సరుకుల పంపిణీపై జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులకు ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది.



ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 1603 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 6,71,803 రేషన్‌కార్డులు ఉన్నాయి. వీటిలో 19,77,698 మంది లబ్ధిదారులు సభ్యులుగా ఉన్నారు. జిల్లాలోని 422 మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (ఎండియు) వాహనాల ద్వారా ఈనెలలో సరుకులను అందించనున్నారు. బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార అందిస్తారని అంతా భావించినా జిల్లాకు సరుకులు రాలేదు. పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఉన్నతాధికారులు సరుకుల కోసం టెండర్లను ఆహ్వానించినా, సకాలంలో పూర్తి కాలేదని తెలుస్తోంది. దీంతో ఎప్పటి మాదిరిగానే కార్డులో ఎంతమంది సభ్యులు ఉంటే అన్ని కేజీల బియ్యం ఇవ్వనున్నారు. అర్బన్ ప్రాంతంలో మాత్రం బియ్యంతో పాటు రాగులు, గోధుమపిండి ఇవ్వనున్నారు. ప్రతి కార్డుపై కేజీ చొప్పున అందించనున్నారు. అదేవిధంగా బియ్యం మూడు కేజీలను తగ్గించి దాని స్థానంలో అంతే మొత్తంలో రాగులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

కందిపప్పు ధరలు పైపైకి

ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా పంపిణీ నిలిచిపోవడంతో కందిపప్పు ధరలు క్రమేణా పెరుగుతున్నాయి. ఎండియు వాహనాల ద్వారా గతంలో రాయితీపై ప్రభుత్వం కేజీ రూ.67కే కందిపప్పు అందించేది. ఇప్పుడు పంపిణీ చేయకపోవడంతో మార్కెట్‌లో కందిపప్పు ధర అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం కందిపప్పు ధర రూ.180 నుంచి రూ.200కు చేరింది. పంచదార పరిస్థితి అలానే ఉంది. రాయితీపై అరకేజీ పంచదార రూ.17కే పేదలకు దక్కేది. ఇప్పుడు మార్కెట్‌లో రూ.24 వరకు పెరిగింది.

ఎండియుల కొనసాగింపుపై సందిగ్ధత

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేసేందుకు మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్స్ (ఎండియు) వ్యవస్థను 2021, ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. రేషన్ డోర్ డెలివరీ కోసం ప్రభుత్వం రూ.5.83 లక్షల విలువైన వాహనాలను అందించింది. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేందుకు జిల్లాలో 422 మంది ఆపరేటర్లను నియమించారు. డోర్ డెలివరీ చేసే ఆపరేటర్‌కు తొలుత ప్రభుత్వం రూ.16 వేలు వేతనంగా నిర్ణయించింది. వాహనాలకు డ్రైవర్లుగా మాత్రమే పనిచేయాల్సి ఉంటుందని చెప్పిన ప్రభుత్వం తర్వాత వారితో తూకం, ఈ-పాస్ మిషన్‌లో వివరాలు నమోదు తదితర పనులు అప్పగించింది. దీంతో తమకు ఇస్తున్న వేతనం చాలదని అప్పట్లో వారు ఆందోళనకు దిగడంతో వేతనాన్ని రూ.21వేలకు పెంచింది. రేషన్ వాహనానికి సమకూర్చిన రుణానికి వాయిదా సొమ్ముగా రూ.మూడు వేలను జమ చేసుకుంటోంది. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఈ వ్యవస్థను రద్దు చేసి, పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాల ద్వారా సరుకులను అందిస్తారనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికిప్పుడే దీన్ని రద్దు చేసే అవకాశం ఉండకపోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఎండియు వ్యవస్థ నిర్వహణకు గతంలోనే బడ్జెట్ కేటాయింపులు చేసిన నేపథ్యంలో వచ్చే ఏడాది మార్చి వరకు కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు.



అక్షిత మృతదేహం

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - నందిగాం

మండలంలోని అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నిమ్మక అక్షిత (17) మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కళాశాల ప్రిన్సిపాల్ బి.దమయంతి తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు మండలంలోని మహసింగికి చెందిన అక్షిత గత నెల 24న గురుకుల కళాశాలలో సిఇసి విభాగంలో ప్రవేశం పొంది 26వ తేదీన ఇంటికి వెళ్లింది. 29వ తేదీన తిరిగి కళాశాలకు వచ్చింది. మంగళవారం రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో డార్మిటరీలోని మరుగుదొడ్డి పక్కన ఉన్న కిటికీ ఊచలకు చున్నీతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. బుధవారం వేకువజామున దీన్ని గుర్తించిన తోటి విద్యార్థులు ప్రిన్సిపాల్ దమయంతికి సమాచారం ఇవ్వడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు గిరి, శ్రావణికి సమాచారం అందజేశారు. టెక్కలి డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, నందిగాం ఎస్ఐ మహమ్మద్ అమిర్ అలీ సంఘటనా స్థలాన్ని పరిశీలించి విద్యార్థులు, గురుకుల కళాశాల సిబ్బంది నుంచి వివరాలను సేకరించారు. విద్యార్థిని మృతికి గల స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. పదో తరగతి వరకు తెలుగు మీడియంలో చదువుకున్న తనకు ఇంటర్‌లో ఇంగ్లీష్ మీడియం కష్టంగా ఉన్నట్లు సహచర విద్యార్థినులకు చెప్పినట్లు తెలిసింది. పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ప్రభుత్వాస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. అక్కడకు చేరుకున్న తల్లిదండ్రులు కుమార్తె మృతదేహాన్ని చూసి భోరున విలపించారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సమగ్ర విచారణ చేయాలి

అక్షిత మృతిపై సమగ్ర విచారణ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చందు, బి.హరీష్, దళిత సంఘాల నాయకులు బి.ప్రభాకర్, వై.గోపి, డి.గణేష్ తదితరులు డిమాండ్ చేశారు. గురుకుల కళాశాలను సందర్శించి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. కనీసం తల్లిదండ్రులు వచ్చేంత వరకైనా మృతదేహాన్ని ఉంచకుండా పోస్టుమార్టం కోసం తరలించడమేమిటని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ చేపట్టి ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బి.తరుణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నివేదిక ఇవ్వాలి

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై జిల్లా అధికారులు, గురుకులం జిల్లా కో-ఆర్డినేటర్ పూర్తి నివేదిక అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఆదేశించారు. విద్యార్థిని ఆత్మహత్యకు ఒత్తిడి, ఇతర కారణాలేవైనా ఉన్నాయా అన్న కోణంలో సమగ్రంగా దర్యాప్తు చేసిన నివేదించాలన్నారు. నివేదిక ఆధారంగా చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థినులు అధైర్యపడొద్దు

విద్యార్థినులు అధైర్యపడొద్దని, సమస్యలు ఏమైనా ఉంటే హెచ్ఎంకి తెలియజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లాలోని వసతిగృహాల వార్డెన్లు, హెచ్ఎంలు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. నందిగాం గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై దర్యాప్తు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ నందిగాం గురుకుల పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు, తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పించారు. వన్‌స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమస్యలు ఏమైనా ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేయాలన్నారు.

సిఫార్సులకే పెద్దపీట

- కోరుకున్న వారికి కోరుకున్న చోటు
- 39 మంది తహశీల్దార్లకు పోస్టుల కేటాయింపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల కోసం ఇతర జిల్లాలకు బదిలీ అయి తిరిగి సొంత జిల్లాకు వచ్చిన తహశీల్దార్లకు పోస్టింగ్‌లు ఇస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్‌లోని పలు సెక్షన్లతో పాటు అన్ని మండలాలకు తహశీల్దార్లను కేటాయించారు. మొత్తం 39 మందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన సిఫార్సుల మేరకే బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది. పోస్టుల కేటాయింపులో అత్యధిక మందికి కోరుకున్న చోటు దక్కింది. అందులో కొంతమందికి సొంత మండలంలోనే పనిచేసే భాగ్యం లభించింది. బాగా పలుకుబడి ఉన్న వారు ప్రశాంతంగా విధులు సాగిపోయే పోస్టులను దక్కించుకున్నారు. రాజకీయ పలుకుబడి లేని వారు మాత్రం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కలెక్టరేట్‌లో కీలకంగా ఉన్న పరిపాలనా అధికారి పోస్టులో జి.ఎ సూర్యనారాయణను నియమించారు. గతంలో పనిచేసిన జి.రాజేశ్వరరావును సి-సెక్షన్ సూపరింటెండెంట్‌గా నియమించారు. ఎన్నికలకు ముందు పనిచేసిన స్థానంలో నియమించవద్దని సిసిఎల్ఎ ఉత్తర్వులు జారీ చేయడంతో అందుకనుగుణంగా పోస్టింగ్‌లు కేటాయించినట్లు తెలుస్తోంది.

తహశీల్దార్లకు కేటాయించిన స్థానాలు

తహశీల్దార్	కేటాయించిన స్థానం
బి.రాజేశ్వరరావు	సూపరింటెండెంట్ కలెక్టరేట్ సి-సెక్షన్
ఎం.సురేష్‌కుమార్	పోలాకి
బి.ప్రభాకరరావు	సూపరింటెండెంట్ కలెక్టరేట్ హెచ్-సెక్షన్
జి.ఎ సూర్యనారాయణ	కలెక్టరేట్ పరిపాలనాధికారి
డి.రామమూర్తి	సూపరింటెండెంట్ కలెక్టరేట్ డి-సెక్షన్
ఎస్.ప్రసాదరావు	రణస్థలం
పి.బాల	వజ్రపుకొత్తూరు
కె.విజయలక్ష్మి	సారవకోట
జి.ప్రభాకరరాజు	టెక్కలి సబ్ కలెక్టర్ ఎఒ
బి.వెంకటరమణ	హిరమండలం
ఎస్.రమేష్ కుమార్	పొందూరు
ఎస్.వెంకటరావు	ఇచ్ఛాపురం
జె.రామారావు	టెక్కలి ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ
ఎస్.గణపతిరావు	శ్రీకాకుళం
జి.లక్ష్మీనారాయణ	జలుమూరు
ఎస్.రమణారావు	గార
ఎ.సింహాచలం	ఎచ్చెర్ల
కె.శ్రీరాములు	గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయం, శ్రీకాకుళం
బి.సత్యం	పలాస
ఎస్.హనుమంతురావు	మెళియాపుట్టి
టి.సత్యనారాయణ	నరసన్నపేట
ఎస్.కిరణ్‌కుమార్	పాతపట్నం
పి.వేణుగోపాలరావు	కొవ్వాడ భూసేకరణ కార్యాలయం
ఎస్.దిలీప్ చక్రవర్తి	టెక్కలి
కె.ప్రవళ్లికప్రియ	ఆర్‌డిఒ కార్యాలయం, కెఆర్ఆర్‌సి
జె.ఈశ్వరమ్మ	బూర్జ
వై.వి పద్మావతి	ఎల్.ఎన్ పేట
బి.మురళీమోహనరావు	కవిటి
ఎం.శ్రీకాంత్	జి.సిగడాం
ఆర్.అప్పలరాజు	కోటబొమ్మాళి
పి.సరోజని	సూపరింటెండెంట్ కలెక్టరేట్ ఇ-సెక్షన్
ఎల్.మధుసూదన్	సరుబుజ్జిలి
బి.పాపారావు	కొత్తూరు
బి.అప్పలస్వామి	సోంపేట
హెచ్.హైమావతి	పలాస ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ
బి.ఎస్.ఎస్ సత్యనారాయణ	టెక్కలి సబ్ కలెక్టర్, కెఆర్‌సిసి
వై.జయలక్ష్మి	కంచిలి
వై.జోగారావు	లావేరు
బి.డి.వి ప్రసాదరావు	మందస

సహకార సంఘాల్లో మెక్కినదంతా కక్కిస్తాం

- అవినీతి చేసిన సొమ్మును రికవరీ చేస్తాం
- ఒక్కరోజులో రైతుకు రుణం మంజూరు చేసేలా చర్యలు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

గత ప్రభుత్వంలో సహకార సంఘాల పరిధిలో అవినీతి, అక్రమాలతో మెక్కినదంతా కక్కిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడలో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆప్కాబ్ అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అనేకచోట్ల నకిలీ ధ్రువపత్రాలతో రుణాలు, రైతుల పేరుతో అదనపు రుణాలు, అధికారులే బినామీ పేర్లతో రుణాలు పొందిన అంశాలు తన దృష్టికి వచ్చాయన్నారు. సహకార వ్యవస్థను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రుణం కోసం రైతులు కాళ్లరిగేలా తిరిగే రోజులు పోవాలని, ఒక్క రోజులో రైతుకు రుణం అందించే విధంగా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేసి త్వరలో ఆ దిశగా చర్యలు ప్రారంభించాలని సూచించారు. రైతు ఆధార్ కార్డుతో మీ భూమి, ఐసి, ఈ-క్రాప్ అనుసంధానం చేసి రుణాల కోసం వచ్చే రైతులకు వేగంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన సహకార సంఘాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆప్కాబ్-డిసిసిబిల నుంచి సహకార సంఘాల ద్వారా ఈ ఏడాది రూ.38.7 వేల కోట్లు అందించేందుకు అంచనా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రుణాలు మంజూరు చేసే క్రమంలో జాప్యం లేకుండా చూడాలని, రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ పంట రుణాలతో పాటు రైతులకు దీర్ఘకాలిక రుణాలు, రైతుల పిల్లల చదువు నిమిత్తం విద్యా రుణాలు, విదేశీ విద్యా రుణాలు మంజూరు చేసేందుకు ఆప్కాబ్ మరింత వేగం పెంచాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఆప్కాబ్ బ్రాంచ్‌ల ఏర్పాటుకు కసరత్తు వేగవంతం చేయాలని, అనుమతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తక్షణమే దరఖాస్తు చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో మహిళా మండలి (ఎస్‌హెచ్‌జి) రుణాలు, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన రుణాలు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన రుణాల మంజూరులో ఆప్కాబ్ బ్రాంచ్‌లు, డిసిసిబిలు తమ సేవలు మరింత విస్తృతం చేయాలని సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రాయితీ రుణాలతో పాటు హామీ లేని రుణాల మంజూరు గురించి ప్రజలకు అవగాహన పెంచి సాధ్యమైనంత ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆప్కాబ్ ఎమ్‌డి శ్రీనాథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అచ్చెన్నాయుడుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆప్కాబ్ అధికారులు

ఇద్దరు మోడల్ స్కూల్ టీచర్స్‌పై విచారణ

ప్రజాశక్తి - పొందూరు, జి.సిగడాం

పొందూరు, జి.సిగడాం మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఇద్దరు టీచర్లు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్నారంటూ కలెక్టర్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డిఇఒ విజయకుమారి బుధవారం విచారణ చేపట్టారు. పొందూరు మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఫిజిక్స్ టీచర్, జి.సిగడాం మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న మ్యాథ్స్ టీచర్ మెడికల్ లీవ్ పెట్టి రాజాంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పెట్టుబడి పెట్టి, అక్కడ పనిచేస్తున్నారని ఫిర్యాదుపై ఆయా ఉపాధ్యాయులను డిప్యూటీ డిఇఒ ప్రశ్నించారు. సెలవులు పెట్టి ప్రైవేటు పాఠశాలలో బోధన చేయడం వల్ల మోడల్ స్కూల్ విద్యార్థుల పరిస్థితి ఏమిటని విచారణలో ప్రశ్నించినట్లు సమాచారం. మోడల్ స్కూల్‌లో పనిచేస్తూ ఇలా ప్రైవేటు పాఠశాలలో పనిచేయరాదని హెచ్చరించారు. విచారణలో ఆయా మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ హెచ్.ప్రభాకర్, అన్నా శామ్యూల్స్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు డిఎస్‌పిల బదిలీ

కాశీబుగ్గ డిఎస్‌పిగా పి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా భారీగా డిఎస్‌పిల బదిలీల్లో భాగంగా జిల్లాలోని నలుగురు డిఎస్‌పిలకు స్థానచలనం కలిగింది. బదిలీ అయిన వారిలో శ్రీకాకుళం డిఎస్‌పి వై.శృతి, కాశీబుగ్గ డిఎస్‌పి జి.నాగేశ్వర్ రెడ్డి, టెక్కలి డిఎస్‌పి డి.బాలచంద్రారెడ్డి, డిటిసి, ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి బి.విజయకుమార్ ఉన్నారు. ఈ నలుగురికీ ఎక్కడా పోస్టింగ్ దక్కలేదు. హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని బదిలీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులకు అనుకూలంగా వ్యవహరించారన్న విమర్శలు వారిపై ఉండడంతో హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. గుంటూరు డిఎస్ఆర్‌బి డిఎస్‌పిగా పనిచేస్తున్న పాత్రుని శ్రీనివాసరావును కాశీబుగ్గ డిఎస్‌పిగా నియమించారు. మిగిలిన మూడుచోట్ల ఇంకా ఎవరినీ నియమించలేదు.

సుందర శ్రీకాకుళం నిర్మాణమే ధ్యేయం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సుందర శ్రీకాకుళం నిర్మాణమే ధ్యేయమని, అందులో భాగంగా నగరంలోని పలు వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని డగ్లస్ స్కూల్ సమీపాన 30, 33, 44 డివిజన్లలో పలు రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రోడ్లు, కాలువల మరమ్మతులు చేపట్టకపోవడంతో వీధుల్లో రోడ్లన్నీ గోతులమయమయ్యాయని తెలిపారు. వర్షం పడితే కాలువల్లో మురుగునీరు రోడ్లపైకి వచ్చి చేరుతోందని చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పలు రోడ్ల నిర్మాణ పనులు మంజూరు చేశామన్నారు. విలీన పంచాయతీల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందన్నారు. నగర అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

బొల్లినేని మెడ్‌స్కిల్స్ (జెమ్స్-రాగోలు)తో సంయుక్తంగా నిర్వహిస్తున్న హెల్త్ సంబంధిత కోర్సులకు 2024-2025 ఏడాదిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ఆఫ్ హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేషన్ (రెండేళ్లు, 40 సీట్లు), పిజి డిప్లమో ఇన్ మెడికల్ రికార్డ్స్ అండ్ హెల్త్ ఇన్‌ఫర్మేషన్ (ఒక ఏడాది, 40 సీట్లు) కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎస్‌సి (జనరల్), బిఫార్మసీ, బిఎస్‌సి (నర్సింగ్), బిహెచ్‌ఎంఎస్ లేదా బిఎఎంఎస్, బిఎ, బికాం తదితర కోర్సులు పూర్తి చేసిన వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని తెలిపారు. 20 నుంచి 35 ఏళ్ల మధ్య గల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, రూ.250 ఆన్‌లైన్ పేమెంట్ చెల్లించి దరఖాస్తులను వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 30వ తేదీ వరకు ఎటువంటి అపరాధరుసము లేకుండా స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీ, బొల్లినేని మెడ్‌స్కిల్స్ సంబంధిత కార్యాలయాల్లో స్వయంగా గానీ, పోస్టల్ ద్వారా పంపించవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు 7995013422, 7680945357 ఫోన్ నంబర్లను సంప్రదించాలని, www.brau.edu.in, www.bolinenimedskills.in వెబ్‌సైట్‌లో చూడాలని పేర్కొన్నారు.



మనుబాకర్‌కు సైకత శుభాకాంక్షలు

ఫ్రాన్స్‌లో నిర్వహిస్తున్న ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అదరగొట్టిన స్టార్ షూటర్ మనుబాకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ సైకత శిల్పి గేదెల హరికృష్ణ మండలంలోని గాజుల కొల్లివలస సమీపంలోని సంగమేశ్వర స్వామి కొండ దిగువన వేసిన సైకత శిల్పం ఆకట్టుకుంది.

- ప్రజాశక్తి, ఆమదాలవలస

8న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ఈనెల ఎనిమిదో తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈమేరకు ఎన్నికల షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ బుధవారం విడుదల చేసిందని సమగ్ర శిక్ష ఎపిసి రోణంకి జయప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఈ ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. నోటిఫికేషన్ విడుదలతో పాటు ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ఐదో తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. 8న ఎన్నికల నిర్వహణ, ఫలితాల వెల్లడి అనంతరం ప్రమాణ స్వీకారం, తొలి సమావేశం ఉంటుందని వివరించారు. ఈ షెడ్యూల్‌ను అనుసరించి పాఠశాలల యాజమాన్యాలు ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

జీడి పరిశ్రమలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

పట్టణంలోని మెళియాపుట్టి రోడ్డు మూడు రోడ్ల కూడలి సమీపంలోని జీడి పరిశ్రమలో బుధవారం వేకువజామున అగ్ని ప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని రోస్టర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఉదయం అటుగా వెళ్తున్న స్థానికులు మంటలను గుర్తించి పోలీసులు, పరిశ్రమ యజమాన్యానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శకటం చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ ప్రమాదంలో పరిశ్రమలోని నాలుగు క్వింటాళ్ల 50 కేజీల జీడిపప్పు బస్తాలు కాలి బూడిదైంది. సుమారు రూ.ఐదు లక్షల ఆస్తి నష్టం ఉంటుందని పరిశ్రమ యజమాని చిట్టి కుమార్ తెలిపారు. యంత్రాలు కూడా కాలిపోయాయని చెప్పారు. పరిశ్రమ యజమాని కుమార్ ఫిర్యాదు మేరకు సిఐ పి.పైడయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.



దగ్ధమవుతున్న జీడిపిక్కల బస్తాలు



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

కేంద్ర బడ్జెట్‌పై నిరసన

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం చేశారని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. టెక్కలి వెంకటేశ్వర కాలనీ రోడ్ కూడలి వద్ద సిపిఎం నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు ప్రస్తావన లేకుండా వివిధ కేటాయింపులు తగ్గించారని అన్నారు. సిఐటియు నాయకులు హెచ్.ఈశ్వరరావు మాట్లాడుతూ అప్పుల ద్వారా నిధులు సమీకరించుకోమని రాష్ట్రానికి చెప్పడం అన్యాయమని అన్నారు. లేబరు కోడ్లను ఎత్తివేయాలని, కార్మిక సంక్షేమం గురించి పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపులు పెంచే విధంగా అన్ని తరగతుల, ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బిజెపి మద్దతు పార్టీలైన టిడిపి, జనసేన నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో ఆనందరావు, ఎల్లయ్య, లక్ష్మణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటరమణ

చిత్తశుద్ధితో హామీల అమలు

టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటరమణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో చిత్తశుద్ధితో పనిచేస్తోందని టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ అన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. వేలాదిమంది నిరుద్యోగులు, రైతులు, పింఛనుదారులకు, యువతకు, పేదలకు లబ్ధిచేకూర్చారన్నారు. పింఛను పెంచడమే కాకుండా ప్రతినెలా 1న ఇంటి వద్దకే అందజేస్తున్నామన్నారు. 2014-19 మధ్య మంజూరైన ఇళ్లకు బిల్లులు సైతం చెల్లించకుండా ప్రజలకు వైసిపి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ఇళ్ల స్థలాల పేరుతో రూ.కోట్లాది నిధులు దారిమళ్లించి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గతంలో నిలిపి వేసిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు కొత్తగా పేదలందరికీ ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో ప్రస్తుతం ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. గ్రామాల్లో మూడు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల సాయాన్ని అందించనున్నట్టు తెలిపారు. సమావేశంలో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణ మాదిగ పాల్గొన్నారు.

చెరువుల లీజులో మత్స్యకారులకు అన్యాయం


వాకౌట్ చేసిన టిడిపి కౌన్సిలర్లు

టిడిపి వార్డు కౌన్సిలర్ల వాకౌట్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మున్సిపాలిటీలోని చెరువుల లీజు విషయమై రెండేళ్లుగా కౌన్సిల్‌లో వాయిదాపై వాయిదా వేస్తూ... మెజారిటీ ఉందని వైసిపి కౌన్సిలర్లు ఏకపక్షంగా లీజు విషయమై నిర్ణయం తీసుకోవడంతో టిడిపి కౌన్సిలర్ నిరసన వ్యక్తం చేస్తూ... సభ నుంచి వాకౌట్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం కౌన్సెల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన అయిదు చెరువుల్లో చేపలు పెంచుకునేందుకు రెండేళ్లుగా మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని టిడిపి కౌన్సిలర్లు గేదె శేఖర్, నారాయణ బెహరా, కాళ్ల దిలీప్‌కుమార్, పత్రీ తవితయ్య, కాళ్ల వెంకటలక్ష్మి ప్రశించి వాకౌట్ చేశారు. కౌన్సెల్ సమావేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి అభ్యంతర పత్రం అందజేశారు. చేపలు చెరువులు బహిరంగ వేలం వేయాలని వైస్ చైర్‌పర్సన్ భారతి దివ్య, జగన్, సమర్థించారు. వార్డు కౌన్సిలర్ జి.శేఖర్ మాట్లాడుతూ సంఘంలో సభ్యులు కానీ, వారి మాటలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది కాదని అన్నారు. రెండేళ్లుగా మత్స్యకారుల జీవనోపాధికి గండి పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కౌన్సెల్ సభ్యులు అభ్యర్థనను తోసిపుచ్చి బహిరంగ వేలం వేసేందుకు ఆమోదించారు. ఒకటి, రెండు, మూడు వార్డుల్లో ట్రాక్టర్ల ద్వారా తాగునీరు సరఫరా


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

చేసేందుకు నిర్ణయించారు. మున్సిపాలిటీలో వీధులకు వీధి పేర్లతో బోర్లు పెట్టేందుకు అనుమతి కోరుతూ రోటరీ క్లబ్ అభ్యర్థనను కౌన్సెల్ ఆమోదించింది. అయితే ప్రజాజీవనానికి ఇబ్బందులు లేకుండా బోర్లు ఏర్పాటుకు టౌన్ ప్లానింగ్ అధికార్లు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. పలు అజెండా అంశాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

రణస్థలం రూరల్: రణస్థలం మండల తహశీల్దార్‌గా నందిగాం ప్రసాదరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజనగరం జిల్లా చీపురుపల్లి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పరిధిలో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఆయనతో పాటు సిఎస్‌డిటి హేమ సుందర్, కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, లెంక ప్రభ, వెలిచేటి సురేష్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సుంకరి ధనుంజయ్, పోలీసు, అశోక్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం తహశీల్దార్‌గా ఎన్.వెంకటరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు బాధ్యతలు చేపట్టిన అప్పారావు


ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు మొక్కను అందజేస్తున్న తహశీల్దార్ ప్రసాదరావు

బదిలీపై వెళ్లిపోయాడు. ఆయన స్థానంలో విశాఖ నుంచి వెంకటరావు ఇక్కడకు బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

పోలాకి: ఎన్నికలు తరువాత రెవెన్యూశాఖలో ప్రభుత్వం చేసిన బదిలీలో బాగంగా పోలాకి తహశీల్దార్‌గా ఎం.సురేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన తహశీల్దార్ ప్రసాదరావు విశాఖ బదిలీపై వెళ్లారు.

కవిటి : కవిటి తహశీల్దార్‌గా బి.మురళీమోహన్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పనిచేసిన తహశీల్దార్ లక్ష్మి అనకాపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లారు.

'మెడ్‌పేస్'కి సెంచూరియన్ విద్యార్థి ఎంపిక

పర్లాకిమిడి : పర్లాకిమిడిలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ఆనామ్ నవాజ్ యునైటెడ్ కింగ్డమ్‌కి చెందిన మెడ్‌పేస్ సంస్థలో ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్‌గా ఎంపికయ్యారని వర్సిటీ ఉపాధ్యక్షులు డి.డి.ఎన్.రావు బుధవారం తెలిపారు. బిటెక్ ఫైటో ఫార్మా స్యూటికల్స్ పూర్తి చేశారని అన్నారు. వార్షిక వేతనం రూ.54 లక్షలు అందుకున్నట్లు వివరించారు. అత్యధిక వార్షిక వేతనం కలిగిన మొదటి విద్యార్థిగా గుర్తింపు పొందారని తెలిపారు. నవాజ్‌కు రిజిస్ట్రార్ డాక్టర్ అనితా పాత్ర, వర్సిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.


నవాజ్

టౌన్‌షిప్‌తో మారనున్న పలాస ముఖచిత్రం

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

టౌన్‌సిప్‌తో పలాస ముఖచిత్రం మారుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని బొడ్డపాడు రెవెన్యూ పరిధిలో నిర్మిస్తున్న టౌన్ షిప్ ప్రాంతాన్ని బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కనే 150 ఎకరాల విస్తీరణంలో నిర్మాణం జరుగుతున్న టౌన్ షిప్‌ను పలాస ముఖచిత్రాన్ని మార్చే విధంగా ఉందన్నారు. ఇంతవరకు ఎక్కడా 150 ఎకరాల్లో లే అవుట్లు వేయలేని తెలిపారు. ఇందులో మొదటి విడతగా 50 ఎకరాల్లో లే అవుట్లు వేశారని అన్నారు. వీటిలో విశ్రాంత ఉద్యోగులకు 20 శాతం రిజర్వేషన్ తో పాటు మధ్య తరగతి కుటుంబీకులకు అన్ని సౌకర్యాలతో నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. జిల్లాలో ఆర్థిక పట్టణంగా పలాస రూపుదిద్దుకొని ఉందన్నారు. ఈ టౌన్ షిప్ ద్వారా పెట్టుబడులతో పాటు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. మూడేళ్లల్లో టౌన్ షిప్ నిర్మాణం పూర్తి కానుందన్నారు. ఇళ్ల స్థలాల కోసం మూడు విడతల్లో నగదులు చెల్లించే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఇవ్వటికే 40 మంది లే అవుట్ల కోసం బుక్ చేసుకున్నట్లు తెలిపారు. టౌన్ షిప్ ద్వారా వచ్చే ప్రతి రూపాయి మున్సిపాలిటీ అభివృద్ధికే ఖర్చు చేసేందుకు ఎమ్మెల్యేగా తాను భరోసా ఇస్తున్నానన్నారు. అందువల్ల టౌన్ షిప్ లే అవుట్ స్థలాలను ప్రతిఒక్కరూ


లేఅవుట్ ప్లాన్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిరీష

కొనుగోలు చేసుకొని సకల సౌకర్యాలతో గృహాలు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సుడా వైస్ చైర్మన్ ఓబులేష్, ప్లానింగ్ అధికారి టి.జి.రామ్మోహన్, జిల్లా టౌన్ అండ్ కాంట్రీట్ ప్లానింగ్ అధికారి కిషోర్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఇఇ సుగుణాకర్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, టి.రవిశంకర్‌గుప్తా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విశాలంగా ఉన్న రోడ్డు

జంగిల్స్ తొలగింపు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం నౌపడ నుంచి వెంకటాపురం రహదారిలో సీతానగరం నుంచి శనగపేట వరకు ఉన్న ముళ్లపొదలను ఆర్‌అండ్‌బి అధికారులు తొలగించారు. జూలై 26న 'ప్రజాశక్తి'లో జంగిల్ క్లియరెన్స్ లేక అవస్థలు అని వచ్చిన కథనానికి ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించారు. ఈ మేరకు ప్రొక్లెయినర్‌తో రోడ్డు ఇరువైపులా ఉన్న ముళ్లపదలను తొలగించి రాకపోకలకు ఆటంకం లేకుండా చేశారు. దీనిపై గ్రామస్తులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నేలబావిలో మందులను పరిశీలిస్తున్న వైద్యాధికారి శివశంకర్

వైద్యాధికారుల విచారణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- పొందూరు

మండలం కనిమెట్టలో 'నేలబావిలో మందులు' అంటూ ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై బుధవారం వైద్యాధికారి శివశంకర్ విచారణ జరిపారు. దీనిపై గ్రామంలో నేలబావి, చెత్త కుప్పల్లో పారబోసిన మందులు పరిశీలించారు. ఈ విషయమై స్థానిక వైద్యసిబ్బంది, సచివాలయం సిబ్బందిని విచారించారు. ఈ నివేదికను జిల్లా అధికారులకు అంద జేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విచారణలో సిహెచ్ఒ వాణికుమారి, హెచ్ఎస్ మణి ప్రసాద్ పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

తాగునీటి సమస్యలు తలెత్తరాదు

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

జిల్లావ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు ఆదేశించారు. మండలంలోని నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో బుధవారం రాత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో కలుషిత తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు. ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.


అవగాహన కల్పిస్తున్న ఎంఎస్ఐ కృష్ణారావు

మత్తు పదార్థాల జోలికి పోవద్దు

ప్రజాశక్తి- సోంపేట

విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోవద్దని బారువ ఎఎస్ఐ కె.కృష్ణారావు సూచించారు. మండలంలోని కొర్లం బాలకృష్ణ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం, దుష్పరిణామాలు, చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కావద్దన్నారు. మత్తు పదార్థాలు సేవిస్తే అది శారీరకంగానే కాకుండా మానసికంగానూ ఇబ్బందులు కలగజేస్తుందన్నారు. మత్తు పదార్థాలు సేవించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతి

కోటబొమ్మాళి: మండలంలోని దంతకు చెందిన టిడిపి నాయకులు వెలమల కృష్ణారావు (73) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు బుధవారం గ్రామంలో నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎఎంసి మాజీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య చిన్నమ్మడు, ముగ్గురు కుమారులు ఉన్నారు.


కృష్ణారావు (ఫైల్)

ఆలయ నిర్మాణానికి విరాళం

పలాస : మండలంలోని మాకన్నపల్లిలో నిర్మిస్తున్న శివాలయానికి జిల్లా రైస్ మిల్లుల సంఘం మాజీ కార్యదర్శి, పలాస వ్యాపారవేత్త శాసనపురి మురళీకృష్ణ రూ.9 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చాలా ఏళ్ల క్రితం పలాసలో శివాలయం, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నిర్మాణం చేపట్టి ప్రతిష్ఠించామని అన్నారు. కార్యక్రమంలో మాకన్నపల్లి సర్పంచ్ సైని దేసయ్య, టిడిపి నాయకులు పైల చక్రధర్, పాలవలస వైకుంఠరావు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న మురళీకృష్ణ

మత్స్యకార సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం


నౌపడ : నియామకపత్రం అందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ సీతానగరంలో స్వదేశీయ మత్స్యకార సహకార సంఘానికి నరసన్నపేట మత్స్యశాఖ ఎఫ్‌డిఒ సురేష్ అధ్యక్షతన బుధవారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా వాడరేవు కృష్ణారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బచ్చల చినబాబు, సొసైటీ సెక్రటరీ బచ్చల బ్రహ్మానందం, అలాగే సంఘ బోర్డు సభ్యులుగా లింగూడు కుమారస్వామి, బచ్చల పాండురాజు, బచ్చల ఆదినారాయణ, బచ్చల నాగరాజు, వాడరేవు సింహాచలం, బచ్చల అప్పారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కృష్ణారావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో మత్స్యకారుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

కవిటి: మండలంలోని కపాసుకుద్దిలో జరిగిన సాగర మత్స్యకార సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. అధ్యక్షునిగా బడే డిల్లేషు, ఉపాధ్యక్షుడిగా పుక్కల్ల రామ్మూర్తి, కార్యదర్శిగా దుమ్ము రాజయ్య, ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డి.త్రినాథ్, ఎ.కృష్ణారావు, పి.కామరాజు, బి.బాలయ్య, డి.మోహనరావు, లింగరాజు ఎన్నికయ్యారు. కె.గంగరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బి.కృష్ణారావు, బడే గురుమూర్తి, బడే రామారావు, దుమ్ము రుద్రయ్య, దాసు, హరికృష్ణ, మన్మథరావు పాల్గొన్నారు.

ఘనంగా సువ్వారి గాంధీ జన్మదినం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసిన సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలను అభిమానులు, శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో ఉన్న ఆయన కార్యాలయంలో అభిమానులతో కలిసి గాంధీ కేకును కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. జన్మదిన వేడుకలకు హాజరైన అభిమానులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో ముందుకు సాగేలా భగవంతుడు ఆయనకు సహకారం


కేకు కట్ చేస్తున్న గాంధీ

అందించాలని అభిమానులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్దఎత్తున అభిమానులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సువ్వారి సత్యనారాయణ, సువ్వారి అనిల్, పేడాడ వైకుంఠరావు, బొడ్డేపల్లి గోవిందరావు, పేడాడ పూర్ణారావు, బొడ్డేపల్లి మన్మథ, ఎండ అప్పలనాయుడు, శ్రీను, కృష్ణ, మోహన్, ప్రశాంత్, ఆదినారాయణ, రాధా, శివ, విజయ్, నేతాజీ, అప్పన్న మాస్టారు, రాజశేఖర్, శ్రీను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ నియోజకవర్గ అధ్యక్షునిగా పోతన్నదొర


ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

రణస్థలం: ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎచ్చెర్ల నియోజకవర్గ అధ్యక్షునిగా లావేరు మండలం ప్రజాశక్తి విలేకరి ఇనపకుర్తి పోతన్నదొర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి యూనియన్ జిల్లా నాయకులు కె.వేణుగోపాల్, ఎస్.వెంకటరమణ, ఎ.వెంకట రమణ, డి.ఆనందరావు పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో విలేకరులకు అక్రిడేషన్స్, బస్సుపాసులు ఇవ్వడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు యూట్యూబ్ ఛానల్స్‌లో పనిచేసే వారికి కూడా అక్రిడేషన్స్, బస్సు పాసులు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో పనిచేస్తున్న విలేకరులకు పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇచ్చేవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగిన యూనియన్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని అన్నారు. గ్రామస్థాయిలో విలేకరులందరూ ఐక్యమత్యంగా ఉండాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇనపకుర్తి పోతన్నదొర (ప్రజాశక్తి, లావేరు మండలం), కార్యదర్శిగా యామల తవిటయ్య (వైటిటివి రణస్థలం), ఉపాధ్యక్షులుగా పి.ఈశ్వరరావు (ప్రజాశక్తి, ఎచ్చెర్ల), ఎస్.వరప్రసాదరావు (ప్రజాశక్తి, రణస్థలం), జాయింట్ సెక్రటరీలుగా డి.చిన్నారావు, వి.రాజశేఖర్, ట్రెజరర్‌గా కె.చంద్రశేఖర్, సభ్యులుగా పి.నీలయ్య, బి.కోటేశ్వరరావు, పి.బుజ్జి, ఐ.సంతోష్, పి.శ్రీనివాసరావు, బి.సాయిని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.


చిత్రపటాన్ని అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

డిఆర్‌ఒ గణపతిరావుది ప్రత్యేక స్థానం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించడంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ముందు వరుసలో ఉంటారని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రశంసించారు. జెడ్‌పిలో డిఆర్‌ఒగా గణపతిరావు ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోల సభ రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూశాఖ కీలకమైనదని పేర్కొన్నారు. అలాంటి శాఖలో డిప్యూటీ తహశీల్దార్‌గా ఉద్యోగంలో చేరి వివిధ దశల్లో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నో అవార్డులు సాధించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎన్నికల సందర్భంగా ఆయన ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించి ఉద్యోగులకు ఉన్నతాధికారులకు మంచి సమన్వయం కుదిర్చి విజయవంతంగా ఎన్నికలు పూర్తి కావడానికి తన వంతు కృషి చేశారన్నారు. జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో 30 ఏళ్లు అనుభవం గడించిన గణపతిరావు లాంటి వ్యక్తి ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఏదో ఒక రూపంలో ప్రజా సేవ చేయాలని కోరారు. గణపతిరావు మాట్లాడుతూ ఉద్యోగంలోనే సంతోషం వెతుక్కోవడాన్ని ఆస్వాదిస్తానన్నారు. కార్యక్రమంలో సిపిఒ ప్రసన్నలక్ష్మి, జిల్లా పరిషత్ సిఇఒ వెంకటేశ్వరరావు, డిఆర్‌ఒ కుమారుడు హర్ష పాల్గొన్నారు.

సేవలతోనే పోలీసులకు గుర్తింపు

ఎస్‌పి కె.వి.మహేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా శేష జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిసిఎస్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎ.ఎన్.వి.వెంకటరావు, ఎం.కోటేశ్వరరావు, పి.శ్యామలరావు, కె.రమేష్ బాబు, సరుబుజ్జిలి పిఎస్‌లో పనిచేస్తున్న ఎఎస్ఐ ఎన్.ఆనంద్‌రావు, టి.సూర్య నారాయణలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎస్‌పి చేతుల మీదుగా దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సుదీర్ఘకాలం జిల్లా పోలీస్‌శాఖకు సేవలందించడం చాలా గొప్ప విషయమన్నారు. పోలీసు ఉద్యోగం మానసిక ఒత్తిడితో కూడుకొని కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ విధి నిర్వహణలు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆనందంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు.


ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి

రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన వచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు జి.ప్రేమ్ కాజల్, వి.ఉమామహేశ్వరరావు, డిఎస్‌పిలు త్రినాథరావు, ఎల్.శేషాద్రి, ఎఒ సిహెచ్ గోపినాథ్, సిఐలు ఎల్.సన్యాసినాయుడు, సోమశేఖర్, దేవుళ్లు, పోలీస్ అసోసియేషన్ సభ్యులు కృష్ణం నాయుడు, కె.అప్పన్న, కె.రాధాకృష్ణ, భుజంగరావు, అరుణకుమారి, జగదంబ పాల్గొన్నారు.


కవిటి : ఎరువులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

రైతు సంక్షేమమే ధ్యేయం

కవిటి : రైతు సంక్షేమమే టిడిపి ధ్యేయమని జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్ అన్నారు. కవిటి, కుసుంపురం గ్రామాల్లో బుధవారం రాయితీపై ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలతో పాటు రాయితీపై ఎరువులు అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆరింగి రాజు, బెందాళం తిరుమలరావు, వజ్జ రంగారావు, బల్లెడ శంకరరావు, పిఎసిఎస్ సిఇఒ జానకిరావు, బెందాళం చిరంజీవి, అంగ సురేష్, ఇద్దీ బాబూరావు, జి.చలపతి, కె.లోహదాస్, ఎన్.నాగు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : రేగులపాడు రైతులకు ఎంపిటిపి పట్టా సింహాచలం ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్లి శ్రీధర్, పల్లి రాంబాబు వ్యవసాయశాఖ ఎఇఒ కె.భవాని పాల్గొన్నారు.


రోటరీ నగర్‌లో చోరీ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మేజర్ పంచాయతీ టెక్కలి రోటరీ నగర్‌లోని ఉపాధ్యాయులు వేణుగోపాలరావు ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఈ చోరీలో 12 తులాల బంగారం, రూ.3.5 లక్షలు, కేజీన్నర వెండి చోరీకి గురైంది. బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిఐ పి.పైడియ్య కేసు నమోదు చేశారు. ఈ నెలలో వరుసగా రెండుసార్లు దొంగతనాలు జరగడంతో పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు.

అంకితభావంతో పనిచేస్తే అందరి మన్ననలు

మెళియాపుట్టి: విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగీ అంకిత భావం, నిబద్ధతతో పనిచేయడం వల్ల అందరి మన్ననలు పొందగలరని వక్తలు అన్నారు. మండలంలోని పెద్దలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన ఎ.వి.రమణమూర్తి ఉద్యోగ విరమణ చేపట్టారు. ఈ మేరకు ప్రస్తుత హెచ్ఎం మల్లిపురం లక్ష్మీదేవి అధ్యక్షతన సన్మానసభ నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట రమణ దంపతులకు దుశ్శాలువ కప్పి సన్మానించి మెమెంటో జ్ఞాపికతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే ధర్మాన నారాయణరావు, టెక్కలి ఎస్‌టిఒ భాగ్యలక్ష్మి, ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు, ఎం.వి.రమణ, రాంబాబు, సింహాచలం, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ ఎన్.కుమార స్వామి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీను, ఎం.వి.రమణ, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బి.లలితకుమారి పాల్గొన్నారు.


రమణమూర్తి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


ప్రశంసాపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

శివరామ ప్రసాద్ ఆదర్శం

ప్రజాశక్తి- కవిటి

తోటి ఉపాధ్యాయులతో పాటు నేటి యువతకు శివరామ ప్రసాద్ మాస్టారు ఆదర్శప్రాయుడని ఎంఇఒ ధనుంజయ మజ్జి, నెలవంక సర్పంచ్ గౌతమి రెడ్డి అన్నారు. నెలవంక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శివరామప్రసాద్ ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక పరిజ్ఞానం నేర్పించడంలో శివరామప్రసాద్ మాస్టారిది అందివేసిన చేయని కొనియాడారు. సామాజిక సేవలో ముందుండే మాస్టారు ఎన్నో గుప్త దానాలు చేయడమే కాకుండా తన సొంత గ్రామంతో పాటు నెలవంకలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండేవారని కొనియాడారు. అనంతరం శివరామ ప్రసాద్ మాస్టారు మాట్లాడుతూ తనపై ఇంత ఆదరాభిమానాలు చూపిస్తున్న నెలవంక, తలవరం గ్రామాల ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కుమార్‌మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దువ్వు కృష్ణారెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న ఆర్‌టిసి యూనియన్ నాయకులు

ఎమ్మెల్యే శిరీషకు సన్మానం

పలాస: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ భానుమూర్తి, విజయనగరం జోనల్ సెక్రటరీ బి.కె.మూర్తి, జిల్లా అధ్యక్షుడు త్రినాథ్, కార్యదర్శి దశరథుడు, డిపో నాయకులు దిలీప్‌కుమార్, ఎం.ఎ.రాజు, జి.కె.రాజు, ఎం.ఎం.ఎస్.నారాయణ, పి.ఎల్.నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్యాసినాయుడు

బాలల హక్కుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో న్యాయసేవ సదన్‌లో జువెనిల్ పోలీసు అధికారులతో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ బాలలహక్కుల పరిరక్షణకు పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఎక్కడైనా బాలలపై అఘాయిత్యాలకు పాల్పడి వేధింపులకు గురి చేస్తున్నట్టు పోలీసుల దృష్టికి వస్తే తక్షణమే రంగంలోకి దిగి వారికి రక్షణ కల్పించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బాల్య వివాహాలు జరగకుండా జువెనిల్ పోలీసులు అడ్డుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మైనర్ బాల, బాలికలకు ఏమైనా సమస్య ఉంటే వెంటనే చైల్డ్ వెల్ఫేర్ కమిటిని ఆశ్రయించాలన్నారు. ఈ సదస్సులో న్యాయవాది ఇందిరా ప్రసాద్, బాలల సంరక్షణాధికారి కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

కొల్లివలసలో వైద్యశిబిరం

బూర్జ: మండలంలోని కొల్లివలసలో వైద్య శిబిరం నిర్వహించారు. గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్న తరుణంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ శిబిరంలో సిహెచ్‌ఒ మురళి, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు రూపవతి, సంతోషి, లక్ష్మీ, హెల్త్ సూపర్‌వైజర్ అప్పల నాయుడు పాల్గొన్నారు.

ఆదాయపు పన్ను చట్టాలపై అవగాహన

టెక్కలి రూరల్: ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ప్రతిఒక్కరూ ఆదాయ పన్ను చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని జిల్లా ఆదాయపు పన్ను శాఖాధికారి కె.రవిశంకర్ అన్నారు. టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల భోధన సిబ్బందితో ఆదాయపు పన్ను చట్టాలపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ప్రతిఉద్యోగి వారి వారి ఆదాయ వనరులను తెలియజేసే సంబంధిత దరఖాస్తు ద్వారా విధిగా తెలియజేయాలన్నారు. చట్ట ప్రకారం లైసెన్స్ పొందిన వారి నుంచి మాత్రమే సలహాలు తీసుకోవాలన్నారు. ఆదాయపు పన్నుశాఖకు వ్యక్తులు సమాచారం ఇవ్వక పోయినా బ్యాంక్లు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల ద్వారా తమ శాఖకు వివరాలు అందుతాయన్నారు. అతితెలివి ప్రదర్శించి చిక్కుల్లో పడవొద్దని సూచించారు. ఆదాయపు పన్ను రాయితీ కోసం సేవా సంస్థలకు, దేవాలయాలకు ఇస్తున్న అన్ని విరాలాలకు వంద శాతం రాయితీ రాదని, ఆ సంస్థలకు ఆ హోదా ఉందో లేదో అని వ్యక్తిగతంగా విచారించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈయనతో పాటు ఇనస్పెక్టర్ పి.రవితేజ, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సిఎఒ ఎన్.ఎ.ఎన్.రాజు పాల్గొన్నారు.


కమిషనర్‌తో మాట్లాడుతున్న పౌరసంక్షేమ వేదిక ప్రతినిధులు

డిసిసిబి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని విలీన పంచాయతీలను ఆనుకుని ఉన్న డిసిసిబి కాలనీ, జగన్నాథ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని పట్టణ పౌర సంక్షేమ వేదిక కన్వీనర్ మాతల గోవర్ధన్ కోరారు. బుధవారం ఈ కాలనీల్లో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుకు సమస్యలు వివరించారు. ప్రధానంగా గత ప్రభుత్వం టెండర్లు పిలిచిన మురుగు కాల్వ, మిర్తిబట్టి పనులు చేపట్టక పోవడంతో రోడ్లపైనే నీరు ప్రవహిస్తోందని వివరించారు. సకాలంలో పనులు చేపట్టకపోవడంతో ఎప్పటికప్పుడు సిమెంట్, ఐరన్ ధరలు పెరిగి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని వివరించారు. దీంతో ఈ ప్రాంతవాసులు నిత్యం సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. కాలనీలో రోడ్లకు ఇరువైపులా మురుగు నీటి కాల్వలను నిర్మించాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ తక్షణమే పనులకు టెండర్లు పిలవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో వేదిక ప్రతినిధులు ఎం.ఆదినారాయణమూర్తి, జి.పద్మావతి, వెంకటేశ్వర్లు, పాపారావు, విజయకుమార్ తదితరులున్నారు.

హెపటైటిస్‌పై నిర్లక్ష్యం వద్దు

శ్రీకాకుళం అర్బన్: అక్షయ సేవాసమితి ఆధ్వర్యాన డే అండ్ నైట్ జంక్షన్ వద్ద బుధవారం కాలేయ సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైబ్రో స్కేనింగ్ నిర్వహించారు. ప్రముఖ వైద్యులు ఆర్.ప్రశాంత్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ సహకారంతో కాలేయ సమస్యతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ హెపటైటిస్ వైరస్ వలన లివర్‌కు వచ్చే సమస్యని, ఎ, బి, సి, డి అనే ఐదు రకాల వైరస్‌ల వ్యాప్తి వలన కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకుతుందని, లివర్ కేన్సర్ రావడానికి అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొడిగి మధు మాట్లాడుతూ జిల్లాలో కాలేయం సమస్యతో బాధపడుతున్న పేదలకు సంస్థ ద్వారా ప్రతినెల స్కానింగ్ ఉచితంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కిరణ్ కుమార్, జె.ఎస్.రాజు, మణికుమార్, భవాని శంకర్, జైకృష్ణ పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలతోనే సంతృప్తి

ఆమదాలవలస: సామాజిక కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. బుధవారం దుంపల జగదీశ్, స్వప్న (ఎన్ఆర్ఐ) దంపతుల సహకారంతో 10 మంది అనాథ పిల్లలకు నూతన వస్త్రాలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, సాయి, రాము, రామారావు, హరీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం


రణస్థలం రూరల్ : పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు


పోలాకి : పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- ఆమదాలవలస

టిడిపి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తొగరాం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్య, నోటు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యేగా విజయం సాధించి తొలిసారి కళాశాలకు విచ్చేసిన రవికుమార్‌ను డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు సత్యనారాయణ, వర్మ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రవికుమార్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి తమ నివాస ప్రాంతంలో ఒక మొక్కను నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందించడానికి కృషి చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అధికారం చేపట్టడంతో ఇంటర్ విద్యార్థులకు కూడా నేడు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించడం జరిగిందన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు జరిగేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి పంగనామాలు పెట్టారని ఎద్దేవాచేశారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అమలు చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మాజీ సిఎం జగన్ భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించారన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించడానికి తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సుజాత, నూక రాజు, అన్నెపు భాస్కరరావు, సర్పంచ్‌లు బొడ్డేపల్లి గౌరీపతి, సనపల చెల్లంనాయుడు, చేపేన సత్తిరాజు, పైడి లక్ష్మి, బోర గోవిందరావు రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సాధన చేయాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, బ్యాగ్‌లను బుధవారం అందజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న పుస్తకాలు, యూనిఫామ్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమములో ప్రిన్సిపాల్ జె.విజయలక్ష్మి, కూటమి నాయకులు దన్నాన సత్యన్నారాయణ, దన్నాన స్వామినాయుడు, సుంకరి ధనుంజయరావు, జనపల గోవిందరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి, విద్యతోనే సమాజ అభివృద్ధి అని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బుధవారం ప్రభుత్వం మహిళా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తొలుత కళాశాల సమస్యలు, విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణవేణి, లెక్చరర్లు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోలాకి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన టెస్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఈ పుస్తకాలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ సింహంభట్ల నాగ కుమారి తెలిపారు. మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందిస్తూ... ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేంద్రశర్మ, వెంకటలక్ష్మి, ధనుంజయరావు, శాంతిస్వరూప్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని పూండిగోవిందపురం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు గోవిందపురం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కర్నీ రమణ, మాజీ సర్పంచ్ సీపాన గోపి, ప్రిన్సిపాల్ రమేష్ పట్నాయక్, ఇన్‌ఛార్జి రమణమూర్తి పాల్గొన్నారు.


ఆమదాలవలస : పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్


శ్రీకాకుళం అర్బన్ : పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్


వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహుకరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పలాస

కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని మంత్రి కార్యాలయంలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పలాస నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వంశధార నీరు పలాస శివారు భూములకు అందించేందుకు కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆమెతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, కొర్ల కన్నారావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, శంకర్, చంద్రమౌళి, శశిభూషణ్, బి.నాగరాజు, సప్ప నవీన్, దేవుడయ్య, తలగాన నరసింహామూర్తి ఉన్నారు.

పింఛన్ల పంపిణీలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆగస్టు నెలకు సంబంధించి సామాజిక పింఛన్లు పంపిణీ ఆగస్టు 1 గురువారం ఉదయం ఆరు గంటలకే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో మాదిరిగానే నియోజకవర్గంలో 1వ తేదీనే అత్యధిక పింఛన్లను పంపిణీ చేసి శతశాతం నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డిఆర్‌డిఎ అధికారులు, సచివాలయ సిబ్బంది, నియోజకవర్గంలోని రూరల్, గార మండలాల నాయకులతో పాటు నగరంలోని అన్ని డివిజన్లకు చెందిన ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయాలన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మట్టిలో మాణిక్యాలను వెలికితీసే వారు ఉపాధ్యాయులని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో నిర్వహించిన ఎంఇఒ-1 సంపతిరావు అప్పలరాజు బుధవారం ఉద్యోగ విరమణ సభలో పాల్గొని మాట్లాడారు. అప్పలరాజు ఉపాధ్యాయులుగా ఎంత మందికి ఉన్నత శిఖరాలు అందించటంతోపాటు ఎంఇఒగా కీలక భూమిక పోషించారని అన్నారు. అనంతరం ఎంపిడిఒ వై.పద్మజ, వైస్ ఎంపిపి బోయిన నాగేశ్వరరావు, ఎంఇఒ-2 ఎల్.వి.ప్రతాప్‌లు దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఉపాధ్యాయులు గొండు నారాయణరావు, కరుణ్ కుమార్, సర్పంచ్ సంజీవరావు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

ఇచ్ఛాపురం: గ్రామీణ నీటి సరఫరా సబ్ డివిజన్‌లో 23 నెలలుగా కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వాపోయారు. ఈ మేరకు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజును బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ బకాయిపడిన జీతాలు ఇప్పటికైనా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్‌లో కుడా కార్మికులకు జీతాలు తగ్గించేశారని అన్నారు. రాజు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


కవిటి: కాళీమాత డ్రైవర్స్ యూనియన్ (ఉద్దానం కార్ ట్రావెల్స్) నూతన కార్యవర్గం ఎన్నికలు బొరివంకలో బుధవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడుగా మాదిన శ్రీధర్, కార్యదర్శిగా బాలక రవి, ఆర్థిక కార్యదర్శిగా శమళ్ల సర్వేశ్, ఉపాధ్యక్షుడుగా బొడ్డ పృథ్వీ, జాయింట్ సెక్రటరీగా గొండ్యాల కిరణ్, గౌరవాధ్యక్షులుగా పుల్లట మన్మథరావు, దుద్ది విజయం ఎంపికయ్యారు. వీరికి సహచరులు అభినందనలు తెలిపారు.

'లంపి' వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పశువుల్లో ముద్దచర్మ వ్యాధులు రాకుండా ఈ నెల 20 నుంచి ఆగస్టు 18 వరకు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సిబ్బంది అందరు పాల్గొనాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.ఆనందరావు సిబ్బందిని ఆదేశించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదాల వలస, ఎచ్చెర్ల మండలాల్లో సుమారు 23 వేల డోసుల టీకాలు ఈ నెల 20 నుంచి వేస్తున్నట్లు తెలిపారు. ఈ ముద్దచర్మపు వ్యాధి వలన పాడి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని నష్టం జరుగుతుందని, అందుకోసమే ముందస్తుగా ఈ వ్యాధి నిరోధక టీకాలు ఖచ్చితంగా నాలుగు నెలలు దాటిన పశువులన్నింటికి వేయించు కోవాలన్నారు. ఈ వ్యాధి సోకిన దూడల చర్మమంతా పుండ్లు ఏర్పడి జ్వరం తీవ్రత ఎక్కువగా ఉండి, తిండి తినక చనిపోవడం జరుగుందని తెలిపారు. ప్రతి ఏడాది ఈ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. పశు పోషకులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో పశువైద్య సిబ్బంది ముందస్తుగా దండోరాలు వేయించి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

మెళియాపుట్టి: పాడి రైతులు వర్షాకాలంలో పశువులకు సోకే ముద్దశర్మ లంపి వ్యాధి నియంత్రణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని రామకృష్ణ పెంపకం దారుల సంఘం అధ్యక్షులు, జనసేన నాయకులు దుక్క బాలరాజు అన్నారు. మండలంలో మర్రిపాడు-సి సచివాలయ పరిధిలో పశువైద్యాధికారులతో కలిసి గ్రామంలో 110 పశువులకు బుధవారం లంపి నియంత్రణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టీకాలు నాలుగు మాసాలు వయసు పైబడిన దూడల నుంచి అన్ని పశువులకు టీకాలు వేయించాలన్నారు. పశువైద్య సిబ్బంది సిహెచ్. రమేష్, వీరమ్మ, చలపతి, హెచ్.గణపతిరావు పాల్గొన్నారు.


నిరాశ్రయులకు అన్నదానం చేస్తున్న యువత

నిస్సహాయులకు అన్నదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్


నగరంలో నిస్సహాయులకు అన్నవితరణ సేవను కొన్ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు కలిసి నిరంతరం కొనసాగిస్తున్నారని, ఆహారాన్ని వృధా చేయెద్దని ఉర్లం శివతేజ అన్నారు. బుధవారం నగరంలో ఉదయం పూట నిరుపేదలకు ఏదో ఒక రూపంలో ఆహారం అందుతుంది. నిరంతర అన్నసేవలో సత్యసాయి ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్, నయా ఎమ్మెల్యే గొండు శంకర్, అన్న కాంటీన్, కొన్ని స్వచ్ఛంధ సంస్థలు ఇలా కొంత మంది సహకారంతో పేదల పొట్ట నిండుతుంది. రాత్రి సమయంలో మాత్రం నిరుపేదల కష్టాలు అన్ని, ఇన్ని కాదు. కనీసం వారికి ఆహారం అందించే వారు కాన రారు. ఇది గమనించిన కొంత మంది యువత, ఉద్యోగరీత్యా ఉదయం తమతమ పనులను చూసుకుంటూ, అలసిన శరీరంతో రాత్రి సమయంలో తమ సొంత ఖర్చులతో ప్రతిదినం ఆహారాన్ని ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ పేదల కడుపు నింపు తున్నారు. పాత బస్ స్టాండ్, పాత బ్రిడ్జి, కొత్త బ్రిడ్జి, ఏడు రోడ్ల కూడలి, డే అండ్ నైట్, కొత్త రోడ్, ఆర్‌టిసి కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో 50 మందికిపైగా పేదలకు అందిస్తున్నారు. వీరికి దాతలు, జిల్లా ప్రముఖులు సహకరిస్తే రాత్రి సమయాల్లో ఆకలి కేకలు వినపడవని యువత చెప్తున్నారు. కొన్ని వేడుకలకు లక్షల్లో ఖర్చుపెడుతున్నారని, ఒక వెయ్యి రూపాయలతో పేదలకు అల్పాహారంతో కడుపు నింపచ్చని, ఆహారాన్ని వృధా చేమకుండా పది మందికి సహాయపడాలన్నారు. ఇందులో భాగంగా మంగళ వారం రాత్రి శివతేజ, జాడ సాయి, అల్లాడ.నవీన్, సుప్రజ రౌత్, జనసేన కార్యకర్త డా.పైడి ప్రదీప్, పొడుగు చరణ్, ఉమా శంకర్, మహాలక్ష్మిలు నగరంలో నిస్సహాయులకు ఆహారాన్ని అందించారు. మిగిలిన ఆహార సమాచా రానికి 8790944902 ఫోన్ ద్వారా సంప్రదించా లన్నారు.

ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా నియమించాలి

ప్రజాశక్తి- పొందూరు

1996 డిఎస్‌సిలో అర్హత సాధించిన తమను ప్రభుత్వం మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) ఉపాధ్యాయులుగా నియమించాలని పైడి కృష్ణారావు, వావిలపల్లి వెంకటరమణ, కె.ప్రసాదరావులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం తాడివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి పూజారి హరిప్రసన్న, గురుగుబెల్లి గోపాలరావులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. 1996 డిఎస్‌సిలో అర్హత సాధించిన వారు రాష్ట్ర వ్యాప్తంగా 135 మంది నిరుద్యోగులుగా ఉన్నా మన్నారు. 1998, 2008 డిఎస్‌సిలో అర్హత సాధించిన వారిని ఉపాధ్యాయులుగా ఏ ప్రాతిపదికన ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా నియమించారో, తమకు కూడా ఆ విధంగా అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై విద్యాశాఖామంత్రి లోకేష్‌ను, జిల్లాలోని మంత్రులను, శాసనసభ్యులను, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులను కలిసి తమ సమస్యను పరి ష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను అంద జేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై 1996 డిఎస్‌సి అర్హులకు న్యాయం జరిగేలా డిటిఎఫ్ తరుపున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు హరిప్రసన్న అన్నారు. డిటిఎఫ్ సభ్యులు చౌదరి వేణుగోపాలరావు, పిఆర్‌టియు సంఘ బాధ్యులు జి.సాయికుమార్ తదితరులున్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న కృష్ణారావు, వెంకటరమణ తదితరులు



పౌష్టికాహారం అందజేస్తున్న శ్రీనివాస్

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రోటరీ క్లబ్ ఆధ్వర్యాన రాగోలు జెమ్స్ వైద్యశాలలో గర్భిణీలకు పౌష్టికాహారం, అవసరమైన మందులను రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షులు ముని శ్రీనివాస్, సెక్రటరీ సంతోష్ దూసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో తల్లులు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, ఆ కారణంగా పిల్లలు తక్కువ బరువుతోను, ఇతరాత్ర కారణాలతో అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. బలమైన ఆహారాన్ని గర్భిణీలు తీసుకోవాలని, అప్పుడే తల్లి ఆరోగ్యం, పుట్టే పిల్లల ఆరోగ్యం బాగుంటుందని, పౌష్టికాహార లోపంతో ఏ గర్భిణీ బాధపడకూడదనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతినెలా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీలు, రోటరీ సభ్యులు డాక్టర్ సందీప్, బమ్మిడి, రమేష్, మల్లా రమేష్, శ్రీనివాస్, జెమ్స్ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణ పరిధిలోని 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ పరిధి బిఆర్ నగర్ ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగింపు, విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 2న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని కెవికె, బిఆర్ నగర్, రైల్వేస్టేషన్, మెయిన్ రోడ్, తహశీల్దార్ కార్యాలయం, ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపం, వరదా వారి క్వార్టర్స్, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని వినియోగదారులు అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

అలాగే మండల పరిధిలో గాజుల కొల్లివలస 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో మునగవలస, గాజుల కొల్లివలస ఫీడర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, పెద్ద జొన్నవలస, మునగవలస, రాధాకృష్ణా పురం, రామచంద్రాపురం, పొన్నంపేట, చిట్టివలస, సైలాడ, కుమ్మరి పేట, చవ్వాకులపేట, అక్కులపేట, తాళ్లవలస, మండాది తదితర గ్రామాలకు సరఫరా నిలిపివేయనున్నట్టు ఆయన తెలిపారు.

సరుబుజ్జిలి: మండల పరిధిలో 11 కెవి రొట్టవలస ఫీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 2న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ సత్తారు బయ్యన్నాయుడు ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మర్రిపాడు, చిగురు వలస, డకరవలస, సింధూవాడ, మూల సవాళాపురం, వెంకటాపురం, ఎజిఎల్ లైన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

పొందూరు: మండలంలోని 33/11 కెవి పొందూరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఇండస్ట్రియల్ ఫీడర్‌లో చెట్టుకొమ్మలు తొలగింపు, మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఇఇ ఎస్.బయ్యన్నాయుడు ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు రాపాక కూడలి, కృష్ణాపురం, పొందూరు మెయిన్‌రోడ్డు, కొంచాడ వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.


ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

ఆరోగ్యానికి వ్యాయామం అవసరం

ప్రజాశక్తి- కొత్తూరు

ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక నివగాం రోడ్డులోని లక్కీ పిట్‌నెస్ జిమ్మును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ఆరోగ్యముంటేనే మనిషి మనుగడ ఉంటుంద న్నారు. ఇటు వంటి జిమ్ము ఈ ప్రాంతంలో ఉండడం సంతోషదాయకమన్నారు. టిడిపి నాయకులు మాతల గాంధీ, అగతముడి అరుణ్ కుమార్, ఎద్దు దాసు నాయుడు, లోతుగెడ్డ ఇందిరరాం, ఎ.మాధవరావు, కె. శ్రీనివాసరావు, ముగిటి కృష్ణ, చొడవరపు రాము, లోకేష్, కె. రామారావు, ఎల్.తిరుపతిరావు, వై.తిరుపతిరావు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న ఏజెంట్లు, ఖాతాదారులు

సహారా డిపాజిట్లు చెల్లించాలి

పలాస: గత 12 ఏళ్లుగా సహారా ఖాతాదారుల డిపాజిట్లు డబ్బులు తక్షనమే చెల్లించాలని సహారా కస్టమర్స్ అండ్ ఫీల్డ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైపల్లి సత్యరాజు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలోని సహారా కార్యాలయం వద్ద బుధవారం సహారా కస్టమర్స్ అండ్ ఫీల్డ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాకుళం రీజన్ పరిధిలో సుమారు రూ.500 కోట్లు సహారా సంస్థ ఖాతాదారులకు ఇవ్వాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో బోయిన సత్య నారాయణ, సూర్యారావు, కె.వరప్రసాదరావు, శ్రీనివాసరావు, బాబూరావు, డి.ఎన్.మోహనరావు, హేమచంద్ర, రూప్ సుందర్, మాధవరావు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీపై ప్రజాభిప్రాయ సేకరణ

కోటబొమ్మాళి: మండలంలో సివిల్ సప్లయి డిప్యూటీ కె.రాము ఆధ్వర్యాన రెవెన్యూ సిబ్బంది బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. గ్రామాల్లో మధ్యాహ్న భోజన పథకం అంగన్వాడీ కేంద్రాలు, వసతిగృహాలు, ఎండియు ఆపరేర్లు, ఎంఇఒలను కలిశారు. బియ్యం పంపిణీ విధానంలో నాణ్యత, పరిమాణాలు వంటి అంశాలపై వివరాలను సేకరించారు. నివేదికను కలెక్టర్‌కు పంపిస్తానని రాము తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు పాల్గొన్నారు.

విఆర్‌ఒకు సన్మానం

సోంపేట : మండలంలోని ఉప్పలం విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన హరిప్రసాద్‌ను బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ గిరి, ఆర్‌ఐ ఢిల్లీ, విఆర్‌ఒల సంఘం అధ్యక్షులు జీవన్, సిబ్బంది పాల్గొన్నారు.

85 జిఒ రద్దు చేయాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ప్రభుత్వ వైద్యులు పిజి ప్రవేశం కొరకు తెచ్చిన ఇన్సర్వీస్ కోటాను తగ్గిస్తూ విడుదల చేసిన జిఒ నంబర్ 85 రద్దు చేసే విధంగా ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వ వైద్యుల సంఘం సభ్యులు, ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుకు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో కృష్ణ చైతన్యతో పాటు పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- పలాస


ప్రసాదరావు (ఫైల్)

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పెంటిభద్రకు చెందిన మాజీ కౌన్సిలర్ సవర పాలేసు కుమారుడు సవర ప్రసాదరావు (34) బుధవారం గ్రామానికి సమీపంలోని ఇంగిలిగాం జీడి తోటలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో భార్యాభర్తల మధ్య తరచూ తగాదాలు పడుతుంటారు. జీడి తోట యజమాని తోటకు వెళ్లగా జీడి చెట్టుకు ఉరివేసుకుని ఉండడం గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుడుకు భార్య యమున, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కాశీబుగ్గ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాశీబుగ్గ ఎస్ఐ పారినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.